క్లుప్తంగా

సోమేశ్వర స్వామికి రుద్రాభిషేకం


ప్రత్యేక అలంకరణలో సోమేశ్వరస్వామి

భీమవరం (ప్రకాశంచౌక్): పంచారామ క్షేత్రం శ్రీ ఉమా సోమేశ్వర జనార్దన స్వామివారికి శనివారం మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష రుద్రాక్ష పూజ, లక్ష కుంకుమార్చన సోమరౌతు దుర్గాప్రసాద్, సునీత దంపతుల చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. దేవస్థానం ఈఓ డి.రామకృష్ణంరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రధాన అర్చకులు చెరుకూరి రామకృష్ణ, కందుకూరి సోంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆడ పిల్లలను రక్షిద్దాం..చదివిద్దాం


పాలకోడేరులో ర్యాలీ నిర్వహిస్తున్న మండల సమాఖ్య సభ్యులు

పాలకోడేరు: ఆడ పిల్లలను బాగా చదివించి ఉన్నత స్థానంలో నిలబెట్టాలని డీపీఎం వెంకటేశ్వరరావు తెలిపారు. పాలకోడేరులో శనివారం మండల సమాఖ్య ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. అనంతరం మండలంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లలను రక్షిద్దాం... చదివిద్దామంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఏపీఎం భారతి, సీసీ మాధవి, సీసీ శారద తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జిని కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ


భీమవరంలో జడ్జి కృష్ణమోహన్‌ను కలిసిన కలెక్టర్ ప్రశాంతి, ఎస్పీ రవిప్రకాష్

భీమవరం: భీమవరం పట్టణంలో తాత్కాలిక న్యాయస్థానాల సముదాయాన్ని ప్రారంభించడానికి శనివారం భీమవరం వచ్చిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి బి.కృష్ణమోహన్‌ను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్పీ యు.రవిప్రకాష్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఒక హోటల్‌లో బసచేసిన జడ్జి కృష్ణమోహన్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు.

ప్రజలంతా శాంతియుత మార్గంలో నడవాలి


అమృతరావు కాలనీలో భారీ స్టార్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

ఆకివీడు: సమాజంలో ప్రజలందరూ శాంతియుత మార్గం నడుచుకోవాలని మండల వైఎస్సార్‌సీపీ బూత్ కన్వీనర్ అంబటి రమేష్ తెలిపారు. స్థానిక అమృతరావు కాలనీలోని అందేవారి బోదె వద్ద ఏఆర్ఎస్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 25 అడుగుల నక్షత్రం(స్టార్)ను శనివారం రాత్రి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబటి రమేష్ మాట్లాడుతూ క్రీస్తు జననానికి ప్రతీకగా ధ్రువ నక్షత్రం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి అందే రాజబాబు, ఏఆర్‌సీ యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను సందర్శించిన హైకోర్టు జడ్జి


జడ్జి కృష్ణమోహన్‌కు అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఆలయ అధికారులు

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణ ఇలవేల్పు శ్రీ మావుళ్ళమ్మను, పంచారామ క్షేత్రం శ్రీ ఉమా సోమేశ్వర స్వామివారిని శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్ దర్శించుకున్నారు. ఆయా ఆలయాల ఈవోలు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందించి, ఆశీర్వచనాలు పలికారు. అనంతరం ఆయనను సత్కరించి అమ్మవారి, స్వామివారి జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి సి.పురుషోత్తం కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంవీ రమణ, ఆలయాల ఈవోలు యర్రంశెట్టి భద్రాజీ, డి.రామకృష్ణంరాజు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ‘వై ఏపీ నీడ్స్ జగన్’


అనాకోడేరులో ప్రజలకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి కుటుంబానికి రూ.50 వేలు నుంచి రూ.10 లక్షల వరకు మేలు చేయడంతో ఏ ఇంటికి వెళ్లినా అభిమానం, ఆప్యాయతతో పలకరిస్తున్నారని ఎంపీపీల సంఘ జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలంలోని అనాకోడేరు గ్రామంలో శనివారం ‘ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..’ కార్యక్రమంలో భాగంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి గ్రామంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా విజయ నరసింహరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టే నాటికి ఖజానాలో రూ.100 కోట్లు మాత్రమే చంద్రబాబు ఉంచారని గుర్తు చేశారు. మొదటి రెండేళ్ల కరోనా ప్రభావంలో రాష్ట్ర ఆర్థిక వనరులు లేనప్పటికీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు ఆపలేదన్నారు. అంతేకాక తెల్లరేషన్ కార్డుదారులకు రూ.1,000 ఇచ్చారన్నారు. గత నాలుగున్నరేళ్లలో నవరత్న పథకాలు హామీలను 99.5 శాతం అమలు చేశారన్నారు. సచివాయల వ్యవస్థ, ఆర్‌బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించడమే కాకుండా సీసీ రోడ్లు, హార్బర్లు, పోర్టులు నిర్మిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా రంజక పాలన సాగిస్తున్నారన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధిపై మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్, సీనియర్ నాయకుడు అల్లూరి రవికుమార్ రాజు, ఉప సర్పంచ్ పిడకల యెహోషువా, ఎంపీటీసీ మైనపు వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి కృష్ణమూర్తి, పెచ్చెట్టి సత్యనారాయణ, తానింకి బంగారయ్య, నంబూరి వెంకట కృష్ణంరాజు, కొట్టి కుటుంబరావు, కొప్పర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మావుళ్లమ్మకు బంగారం

భీమవరం (ప్రకాశంచౌక్): పట్టణ ఇలవేల్పు శ్రీ మావుళ్లమ్మకు కాళ్లకూరుకు చెందిన బొర్రా పద్మావతి 7 గ్రాముల బంగారం సమర్పించారు. దాతకు ఆలయ సిబ్బంది అమ్మవారి ప్రసాదం, రసీదును అందజేశారు. ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

కాళ్ల: మండలంలోని కాళ్ళకూరు గ్రామంలో వేంచేసియున్న స్వయంభు శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం శనివారం గోవింద నామ స్మరణతో మార్మోగింది. కార్తీక మాసం శని త్రయోదశి సందర్భంగా జిల్లా నలుమూలల నుంచే కాక చుట్టుపక్కల జిల్లాల్లోని గ్రామాల నుంచి స్వామివారి దర్శనం కోసం వేలాదిగా తరలి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులతో క్యూలైన్లు నిండిపోయాయి, స్వామివారి దర్శనానికి గంటల తరబడి క్యూలైన్‌లో వేచి ఉండాల్సి వచ్చింది. దేవస్థానం ఈవో మోకా అరుణ్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

అన్ని వర్గాల సంక్షేమమే జగన్ ధ్యేయం

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు


అయిభీమవరం గ్రామంలో సంక్షేమ బ్రోచర్‌ను మహిళకు అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఆకివీడు: అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు తెలిపారు. మండలంలోని అయిభీమవరం గ్రామంలో మూడవ రోజు శనివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్న తీరును ప్రజలు వివరించారు. సంక్షేమ పథకాలు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా వస్తున్నాయని, మీరు వచ్చి అడిగే అవకాశం కూడా వలంటీర్లు ఇవ్వడం లేదని చెప్పారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ పేదల అభివృద్ధిని పెత్తందార్లు ఓర్వలేకపోతున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికలు పేదలు, పెత్తందార్ల మధ్యేనని ఆయన అన్నారు. పేదల పార్టీ వైఎస్సార్‌సీపీ అన్నారు. గ్రామంలో రూ. 37 కోట్ల వ్యయంతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత జగన్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఆయా ప్రాంతాల్లో పురాతనమైన రోడ్లు, డ్రైయినేజీ సౌకర్యం కల్పించాలని ప్రజలు అక్కడక్కడా విజ్ఞప్తి చేశారు. గడప గడపకూ కార్యక్రమం పూర్తి అయిన అనంతరం ప్రాధాన్యతా క్రమంలో రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తామని పీవీఎల్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాలి సామ్రాజ్యం, జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను), ఎంపీపీ కఠారి జయలక్ష్మీ, ఏఎంసీ చైర్మన్ ఎస్కె. రసూల్ బీబీ, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మండల బూత్ కన్వీనర్ అంబటి రమేష్, జేసీఎస్ కన్వీనర్ శిరపు శ్రీనివాస్, గ్రామ వైసీపీ అధ్యక్షుడు అల్లూరి సుబ్బరాజు, మాజీ ఎంపీపీ గొట్టుముక్కల బాబ్జీరాజు, కనుమూరి తస్సేల్‌రాజు, కమతం మహేష్, ఎల్.వీ. శ్రీనివాస్, నంద్యాల కృష్ణ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం.డీ. జహంగీర్, ఎస్కె. హుస్సేన్, ఎండీ.జక్కీ,మాబూ, నందమూరి ప్రకాశం, జోగి నాగరాజు, కార్యదర్శి ఆనంద్, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాటరీ దొంగల అరెస్ట్

పాలకోడేరు: మండలంలోని వివిధ గ్రామాల్లో బ్యాటరీలు, బైకులు దొంగతనం చేస్తున్న యువకులను అదుపులోకి తీసుకున్నట్లు వారి నుంచి 1.98 లక్షలు రూపాయలు విలువైన బ్యాటరీలు, బైకులు స్వాధీనం చేసుకున్నట్లు భీమవరం రూరల్ సీఐ వై.సత్య కిషోర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో బైకు బ్యాటరీల దొంగతనాల కేసులు ఎక్కువ అవ్వడంతో ఎస్సై నాలం శ్రీనివాసరావు తమ సిబ్బందితో పాలకోడేరు మండలంలో నిఘా పెట్టగా కోరుకొల్లు జంక్షన్‌లో అనుమానాస్పదంగా ఉన్న ఐదుగురు యువకులను తీసుకున్నామని వారి నుంచి 13 బ్యాటరీలు ఒక ఇన్వర్టర్, 20 లీటర్ల ఆయిల్, ఒక బైకు రికవరీ చేశామన్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో భీమవరానికి చెందిన కూరపాటి రాజేష్, కర్రి రాము పాత దొంగలే కాగా మోగల్లుకు చెందిన రుద్రరాజు నితిన్ వర్మ, ఎస్.కె చాంద్ బాషా, గరగపర్రుకు చెందిన సిరింగుల ఏసేబు రాజులను అదుపులోకి తీసుకున్నామని వివరించారు. నిందితులను కోర్టులో హాజరు పరచగా రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

పేకాటపై స్థావరంపై దాడి

ఆకివీడు: మండలంలోని దుంపగడప గ్రామంలో పేకాడుతున్న కేంద్రంపై దాడి చేసి ఐదుగురు వ్యక్తుల్ని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ బీ.నాగబాబు శనివారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 2 వేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చెప్పారు. వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

విస్సాకోడేరులో చోరీ

పాలకోడేరు: గ్రామాంతరం వెళ్లి తిరిగి వచ్చేసరికి ఇంటి తాళాలు బద్దలు కొట్టి 19 వేల రూపాయలు విలువైన బంగారం నగలు దొంగిలించి పోయినట్లు విస్సాకోడేరుకు చెందిన బొడ్డు అనూష అనే యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు. ఉద్యోగ నిమిత్తం ఈ నెల 12 వ తేదీన హైదరాబాద్ వెళ్లి 25వ తేదీన వచ్చి చూడగా దొంగతనం జరిగిందని తెలుసుకొని ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు.

రైతు శ్రేయస్సే సీఎం జగన్ లక్ష్యం

ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు


తాడేరులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, చిత్రంలో ఎంపీపీ పేరిచర్ల

భీమవరం అర్బన్: రైతే దేశానికి వెన్నుముక అని, రైతు బాగుంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, వారి అభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలంలోని తాడేరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో శనివారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కోటిపల్లి బాబు, విజయ నరసింహరాజు మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ముఖ్యమంతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా ద్వారా ఏడాదికి రూ.13, 500, రుణ మాఫీ, సున్నా వడ్డీ, పంటల బీమా పథకాలను అమలు చేస్తున్నారన్నారు. అంతేకాక సాగులో అధిక దిగుబడి సాధించేందుకు రైతు భరోసా కేంద్రంలో కియోస్క్ యంత్రం ద్వారా సాగులో ఎప్పటికప్పుడు సాంకేతికతను రైతులకు తెలియజేయడం, నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు అందించడం వంటి ఎన్నో చేస్తున్నారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో రైతులు పంటను విక్రయించేటప్పుడు మధ్యవర్తులు, దళారులు దోచుకునేవారని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా గోనె సంచులు ఉచితంగా ఇవ్వడం, హమాలీ ఛార్జీలు ఇచ్చి రైతులను ఆదుకుంటున్నారన్నారు. జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు డ్రైయిన్‌లు ప్రక్షాళన చేయిస్తున్నారన్నారు. అంతేకాక ప్రభుత్వ పథకాలలో ఏ రైతుకు అన్యాయంగా జరగకుండా ప్రతి రైతుకు మేలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ఏడీఏ డి.శ్రీనివాసరావు, ఏఈ నిమ్మల శ్రీనివాస్, జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, తాడేరు సొసైటీ సీఈవో నందమూరి సుబ్బారావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ కొట్టి కుటుంబరావు, పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు అమోఘం


పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ఆకివీడు: పారిశుద్ధ్య కార్మికుల సేవలు మరువలేనివని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ ఎంవీ. సూర్యనారాయణరాజు చెప్పారు. స్థానిక పేరూరి వెంకటేశ్వర్లు కాశిరత్నమ్మ లయన్స్ భవనంలో శనివారం కార్మికులకు దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంవీ.సూర్యనారాయణరాజు మాట్లాడుతూ అపారిశుద్ధ్యం ఎప్పటికప్పుడు తొలగిస్తున్నందువల్లే మనం ఇలా జీవించగలుగుతున్నామన్నారు. తమ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా, మన ఆరోగ్యం కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు దేవుడులాంటి వాళ్లని ప్రసంశించారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వీవీ. కృష్ణంరాజు రూ. లక్ష ఆర్థిక సహకారంతో 100 మంది కార్మికులకు యూనిఫాం దుస్తులు, ఉచిత కళ్ల జోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ జీ.కృష్ణ మోహన్, కౌన్సిలర్ కట్టా రవీంద్రనాథ్ ఠాగూర్, లయన్స్ ప్రతినిధులు ఆర్వీఎస్. సూర్యనారాయణరాజు, దాట్ల రామరాజు, పీవీ.మురళీకృష్ణంరాజు, వేజెళ్ల దిలీప్, నెల్లి సతీష్, గుర్రం శ్రీనివాస్, వీవీ.శివరామరాజు, బీహెచ్.రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

రోప్ స్కిప్పింగ్ పోటీల్లో వెస్ట్‌బెర్రీ స్కూల్ విద్యార్థుల ప్రతిభ


రోప్ స్కిప్పింగ్ పోటీల్లో బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు

భీమవరం: మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా మలేగోయస్‌లో నిర్వహించిన అంతర్జాతీయ రోప్ స్కిప్పింగ్ పోటీలో భీమవరం వెస్ట్‌బెర్రీ స్కూల్ విద్యార్థులు 16 బంగారు పతకాలు సాధించారని స్కూల్ ప్రిన్సిపల్ సారా స్మిత, డైరెక్టర్ నడింపల్లి మహేష్‌కుమార్ తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను శనివారం విలేకర్లకు తెలిపారు.ఈనెల 17 నుంచి 20వ తేది వరకు నిర్వహించిన పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన 127 స్కూల్స్ నుంచి 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో తమ స్కూల్ విద్యార్థులు పి శ్రీ వైష్ణవి, ఎస్ హేమ హరిశుభాష్ మూడేసి స్వర్ణ పతకాలు, ఎం పుష్పితావలి, డి నందన్ కుమార్ వర్మ రెండేసి స్వర్ణ పతకాలు, డి ఆద్యా, ఎస్ భార్గవి సిరిమహాలక్ష్మి, ఎ శ్రేష్ఠవర్మ, డి భవ్యశ్రీ, బి సూర్య నయన్, డి రేవంత్‌వర్మలు స్వర్ణ పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన కోచ్‌లను ప్రత్యేకంగా అభినందించారు.

నిర్మాణ రంగంలో సాంకేతికత ఎంతో అవసరం


భీమవరం విష్ణు కళాశాలలో మీనా ముర్మకు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

భీమవరం: నిర్మాణ రంగంలో సాంప్రదాయ విధానం ద్వారా నమూనాను రూపొందించే స్థానంలో సాంకేతికత ఎంతో అవసరమని భీమవరం విష్ణు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ దశిక సూర్యానారాయణ అన్నారు. కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ డేటా సైన్స్ సంయుక్తంగా నిర్వహించిన ఏటీఏఎల్ ఎఫ్‌డీపీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఎఫ్‌డీపీ కో కోఆర్డినేటర్ కె విజయ్ మాట్లాడుతూ నిర్మాణ రంగంలో స్మార్ట్ మెటీరియల్స్ ఏకీకరణను పరిశోధించి మన్నిక, స్థిరత్వం, సామర్థ్యం పెంచే ఆవిష్కరణలను అన్వేషించాలని సూచించారు. కోఆర్డినేటర్ పిఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ ఎఫ్‌డిపిలో వివిధ రాష్ట్రాల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 48 మంది అధ్యాపకులు పాల్గొన్నారన్నారు. అనంతరం అతిథులకు జ్ఞాపికలను అందచేశారు. ఈ కార్యక్రమంలో శర్మ, ఎం కార్తికేయన్, షేక్ మహబూబ్‌సుభాని, పి వెంకటదిలీప్ మహేంద్ర, మీనా ముర్మ, కె విజయ్, ఎం వేణు , ఎస్ నాగవిష్ణు తదితరులు పాల్గొన్నారు.

17 నుంచి వికసిత్ సంకల్ప యాత్ర

పాలకోడేరు: మండలంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ వికసిత్ భారత్ పథకం కింద సంకల్ప యాత్ర డిసెంబర్ 17వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని ఎంపీడీవో నాగేంద్ర కుమార్ తెలిపారు. డిసెంబర్ 17న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు కొండేపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, అదే రోజు 2 గంటల నుంచి 5 గంటల వరకు వేంద్ర అగ్రహారంలో, 18వ తేదీ ఉదయం పాలకోడేరులో, మధ్యాహ్నం కుముదవల్లిలో, 19వ తేదీ ఉదయం కోరుకోల్లులో, మధ్యాహ్నం మైప గ్రామంలో, 20వ తేదీ ఉదయం విస్సాకోడేరులో, మధ్యాహ్నం గొరగనమూడి గ్రామంలో, 21వ తేదీ ఉదయం గొల్లలకోడేరులో, మధ్యాహ్నం గరగపర్రులో, 22వ తేదీ ఉదయం పెన్నాద అగ్రహారంలో, మధ్యాహ్నం శృంగవృక్షంలో, 23వ తేదీ ఉదయం వేంద్ర గ్రామంలో, మధ్యాహ్నం మోగల్లు గ్రామంలో యాత్ర ఉంటుందని ఎంపీడీవో చెప్పారు.

నేడు మార్టేరులో అయ్యప్ప పడిపూజ

పెనుమంట్ర: మార్టేరు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని స్వామివారికి కలశపూజ, పడిపూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన గురుస్వామి అడపాల శ్రీనివాస్ శనివారం తెలిపారు. ఆలయానికి ఎదురుగా గల శ్రీ వేణు గోపాలస్వామి ఉన్నత పాఠశాల ఆవరణలో కార్తీక దీపోత్సవం, శివకేశవుల కల్యాణం జరుగుతుందని ఆయన తెలిపారు.

శని త్రయోదశి పూజలు

పెనుమంట్ర మండలం జుత్తిగ గ్రామంలో గల శ్రీ ఉమా వాసుకి రవి సోమేశ్వర స్వామివారి ఆలయ ఆవరణలో ఉన్న నవగ్రహాలయంలో శనివారం కార్తీకమాసం శని త్రయోదశిని పురస్కరించుకుని శనీశ్వరునికి తైలాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు.

ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలి

నరసాపురం: ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రతి ఒక్కరూ చూసుకోవాలని నరసాపురం 10వ అదనపు జిల్లా జడ్జి పి.విజయదుర్గ సూచించారు. నరసాపురం కోర్టులో శనివారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. పట్టణంలోని ఏరియా ప్రభుత్వా సుపత్రి వైద్యులు కోర్టు ఉద్యోగులు, సిబ్బంది, న్యాయవాదులకు పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, హెమోగ్లోబిన్ తదితర పరీక్షలు చేశారు. శిబిరాన్ని ప్రారంభించిన జడ్జి విజయదుర్గ మాట్లాడుతూ కోర్టు విధుల్లో ఉండే ఉద్యోగులు, సిబ్బంది పని ఒత్తిడి కారణంగా అనారోగ్యం పాలవుతారన్నారు. వ్యక్తిగతంగా ఆరోగ్యంపై శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి వెలివర్రులో టీటీడీ కార్యక్రమాలు

ఉండి: టీటీడీ ఆధ్వర్యాన హిందూ ధర్మ ప్రచార పరిషత్ చేపడుతున్న ధార్మిక కార్యక్రమాల్లో భాగంగా డిసెంబర్ 5వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఉండి మండలం వెలివర్రులో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ధార్మిక ఉపన్యాసకుడు అల్లూరి వెంకటరాజు శనివారం తెలిపారు. గ్రామానికి నడిబొడ్డున ఉన్న రామాలయంలో 5 నుంచి 7వ తేదీ వరకు తన ధార్మిక ఉపన్యాసం, భజన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. 8వ తేదీ ప్రత్యేకంగా ఉదయం 9 గంటల నుంచి మహిళలతో మహాలక్ష్మి సామూహిక కుంకుమ పూజలు, గోపూజ నిర్వహిస్తామన్నారు. భక్తులు ఆయా తేదీల్లో తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

పీవీఎల్ పరామర్శ

కాళ్ల: జువ్వలపాలెం సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి 18 ఏళ్ల పాటు విశేష సేవలందించిన గోకరాజు బలరామరాజు మరణం కుటుంబానికి, గ్రామానికి తీరని లోటని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. శనివారం ఆయన బలరామరాజు కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఉప సర్పంచ్ కఠారి లక్ష్మీపతి రాజు, పెనుమత్స గోపాలకృష్ణం రాజు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు గుర్రం బెనహర్, గ్రామ పెద్దలు ఉన్నారు.